తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
25 ఆగస్టు 2026

# చిన్నంబావి అభివృద్ధికి రహదారి బాట

- **రూ.84 కోట్లతో డబుల్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం**
- **పెద్దగడ-వెలగొండ, చిన్నంబావి-చెల్లెపాడు రహదారులకు శంకుస్థాపన**
- **కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ.331 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు**
- **మరో రూ.200 కోట్ల పనులకు ప్రతిపాదనలు..**
- **కొత్త జాతీయ రహదారికి సైతం ప్రతిపాదన**







**చిన్నంబావి, ఆగస్టు 24 (జనంసాక్షి):** చిన్నంబావి మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రహదారి సౌకర్యాల మెరుగుదలకు శ్రీకారం చుట్టింది. మండలంలో రెండు ప్రధాన డబుల్ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ మల్లు రవి శంకుస్థాపన చేశారు. రూ.45 కోట్లతో పెద్దగడ నుంచి వెలగొండ వరకు, రూ.39కోట్లతో చిన్నంబావి నుంచి చెల్లెపాడు వరకు డబుల్ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. రహదారులు పూర్తయితే మండలంలోని గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రైతులకు పంటల రవాణా, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగు పడనున్నాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు రూ.331 కోట్లతో వివిధ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మరో రూ.200 కోట్ల పనులకు ప్రతిపాదనలు నియోజకవర్గంలో ఇంకా అవసరమైన రహదారుల అభివృద్ధి కోసం మరో రూ.200 కోట్ల మేర ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు వెల్లడించారు. అవసరమైన చోట నిధులు మంజూరు చేయించి దశలవారీగా రహదారుల అభివృద్ధి చేపడతామని తెలిపారు.

**కొత్త జాతీయ రహదారికి ప్రతిపాదన...**

అలంపూర్ నుంచి జెట్‌పోల్ మీదుగా లింగాల, దేవరకొండ, నల్గొండ జిల్లా వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఉమ్మడి పాలమూరు ప్రాంతంతో పాటు నల్గొండ జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభించనుంది. రహదారుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ఆర్థిక కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, కొత్త కళ్యాణ్ కుమార్, చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బంగారి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ సాగర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో

# గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు.

గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, 7, 8 అందుబాటులో ఉండాలి మరియు స్వీకరించాలి , ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని.

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ..** జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీస్ జనరేషన్ పూర్తి అయినది అని తెలిపారు మరియు ఈ వారం లోపు నోటీస్ లో ఉన్న ఓటర్ లకు పంచుతారని తెలిపారు.

27వ తేదీన జిల్లాలో గ్రామ/వార్డు సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్,హరిప్రియ, నవీన్‌లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్ డి సి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను

# సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 24(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకువన మహోత్సవంలో జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.సోమవారం మంత్రి కొండా సురేఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

*మిగతా 13లో..*

# ప్రతి గ్రామపంచాయతీలో వెయ్యి మొక్కలు నాటాలి

- **సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**






**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** ఈనెల 25వ తేదీ మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారుల ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిన్నటి నుండి వర్షం కురుస్తుందని మరో రెండు, మూడు రోజులు కంటిన్యూగా వర్షం పడే అవకాశం ఉన్నందున మొక్కలు నాటడానికి ఇది సరైన సమయమని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 17 లక్షల 68 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే మొక్కలు నాటడానికి 2 లక్షల పైగా గుంతలు త్రవ్వి సిద్ధంగా ఉంచడం జరిగిందని, మిగతా గుంతలు తవ్వి మొక్కలు నాటి జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ లతోపాటు అని మున్సిపాలిటీలలో నిర్దేశిత మీద మొక్కలు నాటాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖ ఖాళీ భూములలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను, ప్రజలను ఇన్వాల్వ్ చేస్తూ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటాలని, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా వర్షాలు కురుస్తున్నందున దోమలు పెరిగే అవకాశం ఉన్నందున్ని అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో రేపు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల 780 మంది టీబీ పేషెంట్స్ మెడిసిన్స్ వాడడంపై వైద్య శాఖ అధికారులతో రివ్యూ చేయాలని అన్నారు. సెన్సెస్ 2027 కు సంబంధించి వివిధ శాఖలకు ప్రొఫార్మా అందించడం జరిగిందని ఆ ప్రొఫార్మర్ ప్రకారం వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మెగా ప్లాంటేషన్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ

- బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దరఖాస్తులను నిష్పక్షపాతంగా విచారణ జరిపి సత్వర న్యాయం అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు.

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు.

ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి చట్టపరమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.

# జన్మదిన వేడుకలకు దూరంగా జైపాల్ యాదవ్



- కార్యకర్తలు,అభిమానులు ఆర్భాటాలకు దూరంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి

**కల్వకుర్తి, ఆగస్టు 24(జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి జైపాల్ యాదవ్ జన్మదినం ఈ నెల 25న జరగనుంది. అయితే కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఈ ఏడాది జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారు.ఇటీవల తల్లి, సోదరి, మేనకోడలు తదితర కుటుంబ సభ్యులను కోల్పోవడంతో తీవ్ర విషాదంలో ఉన్నందున జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం, ఆర్భాటాలకు వెళ్లడం సముచితం కాదని జైపాల్ యాదవ్ భావించారు. దీంతో ఈసారి ఎలాంటి వేడుకలు నిర్వహించవద్దని నిర్ణయించారు.

తనను అభిమానించే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ గ్రామాల్లో జన్మదినాన్ని పురస్కరించుకుని నిరాడంబరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. పేదలకు సహాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపే ప్రతి ఒక్కరికీ జైపాల్ యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబంలో విషాదం నెలకొన్న సమయంలో తమకు అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేడుకల కంటే సేవా కార్యక్రమాలే సముచితమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# కుల వివక్షత, మత దురహంకారం లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలి

- ఎంఎస్పీ జాతీయ నేత, జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ



**చేర్యాల, ఆగష్టు 24(జనంసాక్షి):** కుల వివక్షత, మత దురహంకారం లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఎంఎస్పీ జాతీయ నేత, సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి మాదాసు యాదగిరి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నేత సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, సిద్దిపేట జిల్లా కో ఇంచార్జి మల్లిగారి యాదగిరి మాదిగ హాజరై మాట్లాడుతూ.. కుల వివక్షత, సాంఘిక అసమానతలు, మత దురహంకారం లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ పిలుపునిస్తుంది అని అన్నారు. ముఖ్యంగా పేద వర్గాల భవిష్యత్తు కోసం అన్ని వర్గాలను కలుపుకొని శక్తివంతమైన ఉద్యమముగా ముందుకు సాగవలసిన అవసరం ఉంది. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాలు పర్యటించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి గ్రామ కమిటీలలో రాజకీయ పార్టీలకు సంబంధం లేని చదువుకున్న యువతను భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అనుబంధ సంఘాల జాతీయ సదస్సును వరంగల్ జిల్లాలో నిర్వహించే జాతీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలోని మండల కమిటీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల విక్రం, బాలకృష్ణ, తాళ్లపల్లి జాన్, లింగాల వెంకటయ్య, దర్శనం సుందర్, దర్శనం భూపతి, నరసింహ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంగారెడ్డిలో రక్తదాన శిబిరం




**సంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రపంచ బంధుత్వ దినోత్సవం, రాజయోగిని దాదీ ప్రకాశ్ మణి పవిత్ర స్మృతిదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మా కుమారీస్ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 25న రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. సంగారెడ్డిలోని రాజంపేట ఓంశాంతి రోడ్డులో ఉన్న బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది. మానవాళికి సేవ చేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు.

రక్తదానం చేయదలచిన వారు 7799681090,7036329551 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# కిషన్ రెడ్డి గొప్ప మేధా సంపత్తి కలిగిన నాయకులు

- ఘన నివాళి అర్పించిన వెన్నెల గద్దర్, మైనంపల్లి ప్రముఖులు



**శివ్వంపేట, ఆగస్ట్ 24 (జనంసాక్షి):** నర్సాపూర్ నియోజకవర్గ నేత, దివంగత చిలుముల కిషన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, చిలప్‌చెడ్ మాజీ జడ్పీటీసీ చిలుముల శేషసాయి రెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కిషన్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాటాడుతూ నర్సాపూర్ రాజకీయ ప్రస్థానంలో కిషన్ రెడ్డి గొప్ప మేధాసంపత్తి కలిగిన నేతగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. జీవితాంతం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ప్రజా హృదయ నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. రాజకీయంగా చురుకైన నాయకుడిగా ఎదిగి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఇతర నాయకులకు సైతం అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. భౌతికంగా ఆయన లేకపోయినా ప్రజల హృదయాల్లో, జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీరాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ చైర్మన్ మురళీయాదవ్, చంద్రగౌడ్, మహిపాల్ రెడ్డి, రమణ గౌడ్, ఆంజనేయులు గౌడ్, బండారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలం ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్

**నంగునూరు, ఆగస్టు 24(జనంసాక్షి):** నంగునూరు మండల ప్రజలు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మండలం పరిషత్ కార్యాలయంలో శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 9 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అందులో రెవెన్యూ శాఖకు 5, హౌసింగ్ శాఖకు 2, పంచాయతీ రాజ్ శాఖ 1, ఎక్సైజ్ శాఖకు సంబంధించి 1 దరఖాస్తు రావడం జరిగిందని చెప్పారు. అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని, నిర్ణీత గడువు లోపు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ పెట్టుకోవచ్చునని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. నంగునూరు మండలం కొండం రాజుపల్లి గ్రామంలో గొర్రెల పాకలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని గ్రామానికి చెందిన తిరుపతి అనే గ్రామస్తుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. గ్రామంలో జనావాసాల మధ్యలోనే గొర్రెల పాకలు ఏర్పాటు చేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని, ఈగలు దోమలు విజృంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై గ్రామ సర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని గ్రామస్తుడు తిరుపతి తెలిపాడు.




మండలంలో బెల్ట్ షాపులు యదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని నంగునూరు గ్రామానికి చెందిన రాగుల కనకయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయని సామాన్య జనం నుంచి అధిక ధరలు వసూలు చేస్తూ జేబులు గుల్ల చేస్తున్నారని, ఈ విషయం పై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలని రాగుల కనకయ్య కోరాడు.

# స్మార్ట్ రేషన్ కార్డులు తూప్రాన్‌కు బదులుగా వట్టూరు

**తూప్రాన్ ఆగస్టు 24(జనంసాక్షి):** తూప్రాన్‌లోని నాలుగో వార్డులో పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులో తూప్రాన్‌కు బదులుగా వట్టూరు రావడంతో రేషన్ కార్డు తీసుకున్న వినియోగ దారులు ఆందోళన చెంది అధికారుల ఫిర్యాదు చేయగా త్వరలో మార్పులు చేసి కార్డులు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపినట్లు నాలుగో వార్డ్‌కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ తెలిపారు. సోమవారం రోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ లోకార్యక్రమం చేపట్టారు .నాలుగో వార్డుల పంపిణీ చేయగా తూప్రాన్ కి బదులుగా వట్టూరు ఉండడంతో ఆందోళన చెందిన వినియోగదారులు కౌన్సిలర్‌కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాథోడ్ తాసిల్దార్ అధికారులను ఫిర్యాదు చేయగా మార్పుచేసి కార్డులు పంపిణీ చేస్తామని ఆందోళన చెందిన చింత వద్దని తెలిపారు. కౌన్సిలర జైపాల్ రాథోడ్ అధికారులతో మాట్లాడటం తో సరిచేసి కొత్త కార్డులు పంపిణీ చేస్తామని తెలిపినట్లు చెప్పారని ఆందోళన చెందవద్దని త్వరలో నూతన స్మార్ట్ కార్డులు వస్తాయి అని తెలిపారు. దీనితో ఆందోళన చెందిన వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు.



## రేషన్ కార్డు ఉన్నవారందరికీ స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ



**తూప్రాన్, ఆగస్టు 24(జనంసాక్షి):** రేషన్ కార్డులో ఉన్న ప్రతి కుటుంబాన్నికి స్మార్ట్రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీలో పలు వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం  చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి స్మార్తరేషన్ కార్డు అందుతుందని ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు పిల్లలు పుట్టి పది పన్నెండు సంవత్సరాలు అయినా రేషన్ కార్డులో పేరు నమోదు చేసుకోను అనే అవకాశం లేదు కానీ ఇప్పుడు ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కుటుంబంలో ఉన్న ప్రతి బిడ్డకి తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదయి కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాములు రాథోడ్ రఘుపతి నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి ప్రధాన రహదారులు ఆక్రమణలు

- రోడ్డు ఆక్రమణ కట్టడాలను వెంటనే తొలగించాలి
- ఏఐవైఎఫ్ డిమాండ్



**బెజ్జంకి,ఆగస్టు 24(జనంసాక్షి):** మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో అంబేద్కర్ కూడలి నుంచి గుండారం-బెజ్జంకి క్రాసింగ్, బేగంపేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఆక్రమణలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని సోమవారం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ అన్నారు. దుకాణదారులు రోడ్డును ఆనుకుని సామగ్రి ఏర్పాటు చేయడం, సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించిన ఇళ్ల కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కడవెరుగు ప్రవీణ్‌కు ఫిర్యాదు చేసినట్లు మహేష్ తెలిపారు.రహదారిని పరిశీలించి, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న సామగ్రి, అక్రమ నిర్మాణాలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు బోనగిరి శ్రావణ్,మండల అధ్యక్షులు అంతటి రాకేష్,ఉపాధ్యక్షులు రోడ్డ లక్ష్మణ్, రోడ్డ చరణ్,బోనగిరి స్వామి, బాలమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో సచిన్ సవంత్‌తో తోపాజి అనంతకిషన్ ముఖాముఖి



**సంగారెడ్డి ఆగస్టు 24 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్‌తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి  తోపాజి అనంతకిషన్ సోమవారం ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్ఐఆర్ తదితర అంశాలపై సచిన్ సవంత్ ఆరా తీసినట్లు అనంతకిషన్ తెలిపారు.

ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ మేరకు చేరుతున్నాయి, ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎలా ఉంది, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అప్పగించిన కార్యక్రమాలను ఎంతవరకు పూర్తి చేశారు అనే విషయాలను సచిన్ సవంత్ అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.

అలాగే కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానం, ఇప్పటివరకు పార్టీలో నిర్వహించిన బాధ్యతలు, చేపట్టిన పదవులు, పార్టీ కోసం చేసిన కార్యక్రమాల గురించి కూడా సచిన్ సవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారని అనంతకిషన్ తెలిపారు. సచిన్ సవంత్ అడిగిన అన్ని అంశాలకు తాను స్పష్టంగా సమాధానాలు ఇచ్చినట్లు తోపాజి అనంతకిషన్ వెల్లడించారు. భవిష్యత్‌లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం పార్టీ కార్యక్రమాలపై సమీక్షతో పాటు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జరిగినట్లు అనంతకిషన్ పేర్కొన్నారు.

## అవసరాల మేరకే యూరియా కొనుగోలు చేయాలి: ఏఓ శ్వేతాకుమారి

- రైతులు సంయమనం పాటించాలి
- ఎరువుల కొరత రాకుండా ముందస్తు నిల్వలకు దూరంగా ఉండాలి



**కొల్చారం, ఆగస్టు 24 (జనంసాక్షి):** రైతులు సంయమనం పాటించి తమ అవసరాల మేరకే యూరియాను కొనుగోలు చేయాలని కొల్చారం మండల వ్యవసాయ అధికారి ఎం. శ్వేతాకుమారి సూచించారు. ఈ నెల 7వ తేదీ నుంచి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన యాప్ కావడంతో తొలిదశలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు ప్రస్తుత పంట అవసరాలకు సరిపడా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు.

అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల్ల ఇతర రైతులకు యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. రబీ సీజన్ కోసం ముందుగానే యూరియాను నిల్వ చేసుకోకుండా, ప్రస్తుతం సాగులో ఉన్న పంట అవసరాల మేరకే కొనుగోలు చేయాలని కోరారు.

కొల్చారం మండలంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎరువుల సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఏఓ ఎం. శ్వేతాకుమారి తెలిపారు.

## మహిమాన్విత చింతగుట్ట గరుడా ఆంజనేయ క్షేత్రాన్ని అభివృద్ధి చేయండి

- వేద పండితులు రామాదాశి శ్రీపాదశర్మ







**నంగునూరు, ఆగస్టు 24 (జనంసాక్షి):** హనుమాన్, గరుత్మంతుని విగ్రహాలు ఒకే రాతిపై వెలసిన మహిమాన్వితమైన చింతగుట్టు హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని వేద పండితులు రామాదాశి శ్రీపాదశర్మ ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్రప్రసాద్‌కు సూచించారు.

నంగునూరు మండలం తిమ్మాయపల్లి, కోనాయిపల్లి, కొండపాక మండలంలోని బందారం మూడు గ్రామాల శివారులోని  పురాతనమైన గరుడాంజనేయ దేవాలయాన్ని సోమవారం శ్రీపాదశర్మ సందర్శించారు. ఆలయ సమీపంలోని బండపై వెలసిన పాద గుర్తులు, స్వామివారి విగ్రహాలు, 74 అడుగుల గరుడ, హనుమాన్, నరసింహస్వామి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమశాస్త్రం ప్రకారం సుమారుగా రెండు వేల సంవత్సరాల కిందట మహానీయులు ఈప్రాంతంలో తపస్సు చేసినట్లుగా తెలుస్తోందన్నారు. చింతచెట్టు కింద స్వామివారు వెలవడంతో చింతగుట్టు హనుమాన్ గా పేరు వచ్చిందని, ఎంతో పవిత్రమైన ఈఆలయానికి ఘన చరిత్ర ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వెలసిన పురాతన ఆలయ చరిత్రను పరిశీలించి వాస్తవాలు వెలికి తీయాలన్నారు. వేదమూర్థులు బ్రహ్మశ్రీ జంద్యాల రాజేశ్వరశాస్త్రి ఆదేశానుసారం అహోరాత్ర సర్ప సూక్త గరుడ మహసూక్త యాగం ఐదు రోజులపాటు సెప్టెంబర్ 3  నుండి 7 వ తేది  వరకు ఐదు రోజుల దీక్ష స్వాముల సమక్షంలో నిర్వహిస్తామన్నారు.

## నూతన కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి చంద్రశేఖర్



**కోహిర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం కవెల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి డా. ఎ. చంద్రశేఖర్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. కార్యాలయాన్ని పరిశీలించిన ఆయన, పార్టీ కార్యకలాపాలకు అనుకూలంగా తీర్చిదిద్దినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పటేల్‌తో పాటు నాయకులను అభినందించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి కార్యకర్తలంతా ఐక్యతతో ముందుకు సాగాలని, నూతన కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మారాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంలో యువత పాత్ర కీలకమని, యువ నాయకులు నూతన ఉత్సాహంతో కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. రైతులు, పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, నాయకత్వం వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉజ్వల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి




**గట్టు,ఆగస్టు 24(జనంసాక్షి):** గట్టు గ్రామ పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే తప్పుడు రికార్డులు సృష్టించి రూ.22 లక్షల ప్రభుత్వ నిధులను అక్రమంగా స్వాహా చేశారని ఆరోపిస్తూ గట్టు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.పాత బిల్లుల పేరిట ప్రస్తుత సర్పంచ్,మాజీ సర్పంచ్ ఇద్దరూ కలిసి నకిలీ బిల్లులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని వార్డు సభ్యులు కోరారు.

ఈ మేరకు వార్డు సభ్యులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,దోచుకున్న ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను కలుస్తామని, ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# జిన్నారంలో పోచమ్మ ఆలయానికి ఎమ్మెల్యే రూ.12 లక్షల విరాళం

**జిన్నారం, ఆగస్టు 25(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 12 లక్షల రూపాయల భారీ విరాళం అందించి తన దైవభక్తిని మరోమారు చాటుకున్నారు. సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి ఆలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి.. ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈనెల 30న నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తి ప్రపత్తులతో నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజాసేవను తన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా.. ప్రజలను ఐక్యం చేసే సామాజిక వేదికలని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సొంత నిధులతో నియోజకవర్గం వ్యాప్తంగా 200 లకు పైగా దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చీలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం ఆధ్యాత్మికతను ప్రోత్సహించడంతో పాటు ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్ సేవా కార్యక్రమాలు ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని స్థానికులు ప్రశంసించారు.



ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలుగు తండాలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**వెల్దండ ఆగస్టు 24 (జనంసాక్షి):** వెల్దండ మండలం పరిధిలోని పలుగు తండా గ్రామ పంచాయతీలో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి సౌజన్యంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ సభావత్ రమేష్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ పేదలకు ఎంతో ప్రయోజనమని, ముందస్తుగా వ్యాధులను గుర్తించుటకు వైద్య శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. బిపి,షుగర్ కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరంలో సుమారు 180 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత పంతు నాయక్,డాక్టర్ లింగం,కామినేని ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే.దేవేందర్ గౌడ్,ఆప్తమాలజీ వైద్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రజావాణిలో 37 అర్జీలు

• ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు సంగీత, పాండు

**సంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు సంగీత, పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు ,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్లు సూచించారు.
ప్రజావాణి కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయి. వీటిలో కలెక్టరేట్‌లో 37, సంగారెడ్డి డివిజన్‌లో 13, జహీరాబాద్ డివిజన్‌లో 3, నారాయణఖేడ్ డివిజన్‌లో 4 ఫిర్యాదులు, వినతులు అందాయి. అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు, వినతులు అందలేదు.ప్రజావాణిలో అందిన వినతుల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ



మండలి, పోలీస్, ఈఈపీఆర్, మున్సిపల్, ఇంటర్మీడియట్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి.
ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ కాల్వకు తక్షణమే నీటిని విడుదల చేయాలి



**గద్వాల, ఆగస్టు 24(జనంసాక్షి):** ఆర్డీఎస్ కాల్వకు తక్షణమే నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరారు.గద్వాల్ కలెక్టరేట్ కు చేరుకుని తమ సమస్యలపై అదనపు కలెక్టర్ మధు మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. వరి, పత్తి పొలాలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాల్వకు నీరు విడుదల చేయకపోతే పంట పూర్తిగా చేతికందక ఇబ్బందులు పడతామన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు. రైతుల విజ్ఞప్తిపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఫీజుల బకాయి - బీజేపీ లడాయి..

• గద్వాలలో బీజేవైఎం ర్యాలీ



**గద్వాల, ఆగస్టు 24(జనంసాక్షి):** హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ నాయకులు ధ్వజమెత్తారు. రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ సూచనతో గద్వాల పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' ర్యాలీ నిర్వహించారు. బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం ఏ ఎలా డి కాలేజీ నుండి కృష్ణవేణి చౌక్, రాజీవ్ మార్గ్, పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి హాజరై మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని, కళాశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమతా గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ట్ విభాగంలో ఎస్.వి. రమేష్‌కు మూడో బహుమతి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యూపీఏ ఫోటో కాంటెస్ట్-2026లో వనపర్తికి చెందిన ఫోటో జర్నలిస్ట్ ఎస్.వి.రమేష్ ప్రతిభ చాటారు. లయన్స్ క్లబ్ విజయవాడ ఆటోనగర్ జెమ్స్ సహకారంతో నిర్వహించిన ఈ ఫోటోగ్రఫీ పోటీల్లో మిస్ట్ విభాగంలో ఎస్.వి.రమేష్ మూడో బహుమతి సాధించారు. విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పేసపి ఈశ్వర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఫోటో



గ్రఫీ అకాడమీ కార్యదర్శి వనమాలి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.
దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 140 మంది ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొనగా, అవార్డు కార్యక్రమానికి దాదాపు 200 మంది ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. మిస్ట్ విభాగంలో మూడో బహుమతి సాధించిన ఎస్.వి.రమేష్‌ను, టి



యూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్,వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు, జిల్లా కార్యదర్శి బి. రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి,ప్రశాంత్,రాష్ట్ర హౌస్ సైడ్ కో కన్వీనర్ శ్రీనివాసరావు జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, పట్టణ అధ్యక్షులు తైల అరుణ్ రాజ్, పలువురు ఫోటోగ్రాఫర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

# రామాయంపేట ప్రజావాణిలో 10 ఫిర్యాదులు

• ఇందిరమ్మ ఇళ్ల కోసం 6 దరఖాస్తులు.. రెవెన్యూ సమస్యలపై 3 ఫిర్యాదులు

**రామాయంపేట, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు.
మొత్తం 10 మంది బాధితులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 6 దరఖాస్తులు అందగా, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ మరో ముగ్గురు దరఖాస్తులు సమర్పించారు. వికలాంగుడికి వీల్‌చైర్ అందించాలని కోరుతూ ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు.ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం




చేసుకుంటూ సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రజనీకుమారి పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజినీ కుమారి, ఎంపీడీవో షాజలోద్దీన్,మున్సిపల్ కమిషనర్ రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా కర్రోళ్ల నవజీవన్



**చేర్యాల, ఆగస్టు 24(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడిగా కర్రోళ్ల నవజీవన్‌ను నియమించడం పట్ల ఆయనకు పలువురు జర్నలిస్టులు, దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కర్రోళ్ల నవ జీవన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి సిద్దిపేట జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.డేవిడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ సిద్దిపేట జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా వారి వెంట ఉండి, సమస్యను పరిష్కరించే వరకు ముందుండి పోరాడుతానని కర్రోళ్ల నవ జీవన్ పేర్కొన్నారు. దళిత జర్నలిస్టుల ఫోరం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషిచేస్తూ, సిద్దిపేట జిల్లాలో దళిత జర్నలిస్టుల ఫోరంను మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## ప్రజావాణిలో 2 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 02 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 01, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 01 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,



పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

## సెల్ టవర్ నిర్మించాలంటూ ప్రజావాణిలో వినతి

- కొండాపూర్ గ్రామ సర్పంచ్ పాండరి



**రేగోడు, ఆగస్టు24 (జనంసాక్షి):** సెల్ టవర్ నిర్మించాలంటూ మండల కేంద్రమైన రేగోడు లోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ పాండరి అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పాండరి మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులు వేల రూపాయలు వెచ్చించి మొబైల్ రీఛార్జిలు చేసుకుంటున్న సరిగ్గా సిగ్నల్స్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొండాపూర్ ప్రాంత జియో నెట్వర్క్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.రేషన్ దుకాణం వద్ద బియ్యం ఇచ్చే సమయంలో లబ్ధిదారుల ఈకేవైసీ కోసం సరిగ్గా సిగ్నల్స్ రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయమై పలుమార్లు కస్టమర్ కేర్ కి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ టవర్‌ను నిర్మించే విధంగా చర్యలు చేపట్టి మొబైల్ వినియోగదారులకు ఊరట కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## చేరువనే మంజీరా.. ఐన ముర్తుజాపూర్ గ్రామస్తులకు నీటి కష్టాలు

- మోటారు ఏర్పాటు చేయడంలో అలసత్వం

**న్యాల్‌కల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** కూతవేటు దూరంలో మంజీరా నది, అరకొరగా మిషన్ భగీరథ నీటి సరఫరా, స్థానిక ప్రజానీకానికి 24/7 గంటల పాటు త్రాగునీటిని అందించాలనే లక్ష్యం నీరు గారుతోంది. అధికారుల అలసత్వంతో మండలంలోని ముర్తుజాపూర్ గ్రామస్తులు గత కొన్ని నెలలుగా త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.

**ఎంపీ నిధులతో.. ఎద్దడి నివారణకు చొరవ...**

గ్రామంలో ఎద్దడి నివారణకు అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి.. ఎంపీ నిధులతో ముర్తుజాపూర్ గ్రామంలో ఓ బోరుబావిని తవ్వించారు. బోరుబావిలో పుష్కలంగా నీరు వచ్చి చేరదంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాతో పాటు.. బోరు బావిద్వారా నీటిని ఉపరితల, మినీ ట్యాంకులకు సరఫరా చేసిన అనంతరం.. తిరిగి ట్యాంకుల ద్వారా గ్రామస్తులకు నీటి సరఫరాను అందజేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. బోరుబావి తవ్వించి దాదాపు 7 నెలలు పూర్తి కావస్తున్న ఇదివరకు బోరు మోటారు ఏర్పాటు చేయకపోవడంతో త్రాగునీటి సమస్య నెలకొంది. సంబంధిత ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్ అధికారులు దృష్టి సారించి బోరుమోటార్ ను ఏర్పాటు చేసి త్రాగునీటి ఎద్దడిని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై.."జనం



సాక్షి" స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండు దృష్టికి తీసుకువెళ్లగా.. త్వరలోనే సమస్యను ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని వివరణ ఇచ్చారు.

## ప్రజావాణిలో 9 ఫిర్యాదులు




**కోహిర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** కోహిర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి 9 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్య క్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఎనిమిది దరఖాస్తులు



**మల్దకల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రతి సోమవారము ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్దకల్ ఎంపిడిఓ ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నము 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయము సమావేశ మందిరములో అర్జీలు ఫిర్యాదులు సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ సంబంధించి నాలుగు, వ్యవసాయ శాఖ సంబంధించి ఒక దరఖాస్తు, ఎంపీడీవో కు ఒకటి,ఎస్సై కు రెండు,ఏఈ ఐబి ఒకటిదరఖాస్తులు వచ్చాయి.ఈ ప్రజావాణిలో 24 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తాసిల్దార్ ఝాన్సీరాణి, వెటర్నరీ డాక్టర్ వినయ్ కుమార్,వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రమాదాలపై స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

**కోహెడ, ఆగస్టు 24(జనంసాక్షి):** మండల కేంద్రంలోని హైస్కూల్ ముందు నుండి శనిగరం వెళ్లే సీసీ రోడ్డు ప్రమాదకరంగా చాలా నునుపుగా ఉండి తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నందున గత కొద్దిరోజులుగా నునుపు సిసి రోడ్డుపై ప్రమాదాల గురించి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో కోహెడ మండల కేంద్రంలోని హైస్కూల్ ముందు సీసీ రోడ్డు గురించి మంత్రితో మాట్లాడడం జరిగిందని శంకర్ తెలిపారు. అందుకు అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కార దిశగా ప్రయాణిస్తుంది. దీనిపై స్పందించిన మంత్రి కి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. గత సోమవారం కోహెడ మండల ప్రజావాణిలో నునుపు సిసి రోడ్డు గురించి ఫిర్యాదు చేయగా ఆర్ అండ్ బి అధికారి అందుబాటులో లేకపోవడం వల్ల సమస్యను వారికి తెలియజేయడం జరిగిందని అన్నారు. సోమవారం ఆర్ అండ్ బి అధికారి ప్రజావాణికి రావడం వలన మా ముందు కోహెడ ఎంపీడీవో, ఆర్ అండ్ బి అధికారితో మాట్లాడి సమస్యను తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.

## సంగాలలో ఉచిత కంటి పరీక్షల శిబిరం



**గద్వాల, ఆగస్టు 24 (జనంసాక్షి);** గద్వాల మండలం సంగాల గ్రామంలో కందూరు రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ జోగులాంబ గద్వాల జిల్లా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సంగాల గ్రామ సర్పంచ్ సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు.స్థానిక చెట్టుకింది పార్వతమ్మ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ఈ శిబిరంలో సంగాలతో పాటు జిల్లేడిబండ, మర్లపల్లి, గోనుపాడు, శెట్టి ఆత్మకూరు, మదనపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపు 150 మంది పాల్గొన్నారు.వారిలో 30 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. కంటి సమస్యలు అధికంగా ఉన్న 25 మందిని గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఏనుగొండలోని కందూరు రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ డా. నళిని, కార్యదర్శి కె. శ్రీహరి, కోశాధికారి టి. తాయన్న, సర్వీస్ చైర్పర్సన్, రెడ్ క్రాస్ చైర్మన్ అయ్యపురెడ్డి, సంగాల సర్పంచ్ కె. రాజశేఖర్, జిల్లేడుబండ సర్పంచ్ బి. నగేష్, మదనపల్లి సర్పంచ్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల పునర్నిర్మాణం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంజె మల్లేశం
- నాగపురి, పెద్దరాజుపేట అధ్యక్షులుగా చెన్నమల్ల బాబు, గర్నపల్లి బాలకిషన్ ఏకగ్రీవ ఎన్నిక



**చేర్యాల, ఆగస్టు 24(జనంసాక్షి):** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు చేర్యాల మండలంలో గ్రామ స్థాయి కాంగ్రెస్ కమిటీల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా మండల అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం నాగపురి, పెద్దరాజుపేట గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగపురి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెన్నమల్ల బాబు, పెద్దరాజుపేట గ్రామ అధ్యక్షుడిగా గర్నపల్లి బాలకిషన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు కండువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుర్మ ఆగం రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, మండల యూత్ అధ్యక్షులు భూమిని బాలరాజు, నల్ల పోచమ్మ చైర్మన్ గూడెపు మహేష్, మంతపురి భూమయ్య, కొలువుల రాజేష్, ఎండీ కలీం పాషా, పోతురాజు మహేందర్ రెడ్డి, బైతి శ్రీశైలం, తెట్టేభావి డేవిడ్, జీడల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా అభిలాష్ ఎన్నిక

మెదక్ బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి): మెదక్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా అభిలాష్ ఎన్నికయ్యారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారుల కార్యవర్గ సంఘం ఎన్నికలు ఈ నెల 20న జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయి. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, రామకృష్ణ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగింది. ఎన్నికల ఏర్పాట్లను ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిధిలోని వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**నూతన కార్యవర్గ వివరాలు...**

జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా అభిలాష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఆర్ఎస్ఐ నరేష్, కోశాధికారిగా విజయ్, సంయుక్త కార్యదర్శిగా రాము ఎన్నికయ్యారు. సంఘం ఎక్స్‌అఫిషియో సభ్యులుగా సాజిద్ అలీ, సతీష్, విజయ్ కుమార్, గంగామణి, నర్సింలు, రేణుక ఎన్నికయ్యారు. కోఆప్షన్ సభ్యులుగా గోపాల్, భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు.

**పోలీసుల సంక్షేమానికి కృషి చేయాలి...**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. పోలీస్ అధికారుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.



# దంచికొట్టిన వర్షానికి.. కూలిన ధర్మపూర్ పాఠశాల కాంపౌండ్ వాల్

- విద్యార్థుల భద్రత గాలిలో.. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం..

మహమ్మదాబాద్, ఆగస్టు 24 (జనంసాక్షి): మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వర్షం బీభత్సం సృష్టించింది.నిన్నరాత్రి కురిసిన భారీ వర్షానికి పాఠశాల కాంపౌండ్ వాల్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో పాఠశాల ఆవరణకు రక్షణ లేకుండా పోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది.. గ్రామస్తుల కథనం ప్రకారం..సుమారు 20,నుంచి 25,ఏళ్ల క్రితం నిర్మించిన కాంపౌండ్ వాల్ కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది.గోడ ఎత్తు తక్కువగా ఉండటంతో ఐదేళ్ల క్రితం దానిని మరింత ఎత్తు పెంచారు.అయితే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాఠశాల చుట్టుపక్కల ఉన్న వరి పొలాల్లో నీరు నిలిచి,నేల పూర్తిగా తడిసిపోయింది.దీంతో బలహీనపడిన గోడ ఒక్కసారిగా కూలిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు.కాంపౌండ్ వాల్ కూలిపోవడంతో పాఠశాల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాల ఆవరణలోకి ఎవరు పడితే వారు ప్రవేశించే పరిస్థితి ఏర్పడటంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





**తక్షణమే నిధులు మంజూరు చేయాలి..**

మహమ్మదాబాద్ మండల పరిధిలోని ధర్మపూర్ పాఠశాల కాంపౌండ్ వాల్ పరిస్థితిని అధికారులు వెంటనే పరిశీలించి, పాఠశాల భద్రతపై సమగ్రంగా అంచనా వేయాలని,గ్రామ సర్పంచ్ కావలి కవిత రాజు, కోరారు. శిథిలమైన గోడ స్థానంలో నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి

అమరచింత, ఆగస్టు 24(జనంసాక్షి): సోమవారం నాడు మండలంలోని గ్రామాల అభివృద్ధి కొరకు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య, క్రీడలు యువజన శాఖ, మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాను సారంగా రాష్ట్ర టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు మండలం లోని మిట్ట నందిమల్లగ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘాశీ భవనాలకు, సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి భూమి పూజ చేసి అదేవిధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ భవనము ఏర్పాటుచేయాలని మిట్ల నందిమల్ల,గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనముకు 20 లక్షల రూపాయలు,మహిళా సంఘం భవనముకు కొరకు 10 లక్షల రూపాయలు, మంత్రి వాకిటి శ్రీహరి మంజూరు. చేసినారు. గ్రామప్రజలు, పెద్దలు, యువకులు,ప్రత్యేకగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రవికాంత్ , వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ , మిట్ట నందిమల్లసర్పంచ్ వడ్డే శ్రీనివాసులు ఉప సర్పంచ్ బోయ ఆనంద్ వార్డు సభ్యులు:అనసూయమ్మఎన్.జ్యోతి,జి.పుష్పలత తిరుపతయ్య.కుర్వఅశోక్,ఎం.డి.



కతాల్.నాగేష్ బాబు బి.అంజనేయులు.లాల్‌కోటవెంకటయ్య.బోయశివయ్యవి. గోపాల్ రెడ్డి.కర్ర జనార్ధన్వెంకట్ రెడ్డి పల్లి.కరిక శ్రీనువడ్ల నరసింహులు.చుక్క రంగారెడ్డివడ్డే రాజు.బి. సత్యన్న.ఎన్. రాజు.ఎన్. ప్రతాప్కర్అంజి.ఎస్. ఆనంద్ కుర్వ ఎల్లప్ప కె.తిప్పన్న, కర్ర చంద్రన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కమలాకర్ గౌడ్ , ఎస్టి సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ నాయక్ ఆర్ఆర్ సెంటర్ ఉప సర్పంచ్ పరిగి భాస్కర్ రెడ్డి మహిపాల్, వీరేష్ గౌడ్, నరేష్ యాదవ్, అమర చింత మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



నంగునూరు, ఆగస్టు 24(జనంసాక్షి): నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. చేర్యాల రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చేర్యాల రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయన్నారు. లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి ,కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రేషన్ డీలర్ ఎల్లారెడ్డి మరియు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం మండల ప్రజావాణిలో 6 దరఖాస్తులు

- స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, రంగసముద్రం నీటి విడుదలకు వినతులు



శ్రీరంగాపురం, (జనంసాక్షి): శ్రీరంగాపురం మండల కేంద్రంలో రెండో వారం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం లి6 దరఖాస్తులు వచ్చాయి. ఎంపీడీవో సునీత అధ్యక్షతన జరిగిన,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.శాఖల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

**రెవెన్యూ శాఖ - 2 దరఖాస్తులు...**

వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సురగౌని భారతి – స్మశాన వాటికస్థలంమంజూరుకోసంవెంకటాపూర్ డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వస్థలం కేటాయింపు వ్యవసాయ శాఖ – 1 దరఖాస్తు వెంకటాపూర్ గ్రామంలో రైతు వేదిక మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ – 1 దరఖాస్తు రంగసముద్రం రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు నీటి విడుదల చేయాలని రైతుల విజ్ఞప్తి

**ఆర్ అండ్ బీ శాఖ - 2 దరఖాస్తులు...**

శ్రీరంగాపురం నుండి వెంకటాపూర్ వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి, నాటిన మొక్కలను సంరక్షించాలని, శ్రీరంగాపురం గ్రామ స్మశాన వాటికలో మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలనివచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో,సునీత అధికారులను ఆదేశించారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు

- అవసరాల మేరకే కొనుగోలు చేయాలి: ఎంఏఓ స్వప్న

కొడిపల్లి ఆగస్టు 24,(జనంసాక్షి): యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతు సమన్వయం పాటిస్తూ తన అవసరానికి సరిపడా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి స్వప్న సూచించారు. అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ నెల 7వ తేదీ నుంచి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన యాప్‌లో తొలిదశలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిచేసే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రైతులందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ఏడాది ఆగస్టులో 1,152 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 1,082 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు స్వప్న వివ రించారు.



కొడిపల్లిలోని మణిగ్రోమోర్ సెంటర్, శ్రీ భాగ్యలక్ష్మి ట్రేడర్స్‌లో మొత్తం 895 యూరియా బస్తాలు బుకింగ్‌కు అందుబాటు లో ఉంటాయని తెలిపారు. అవసరమైన రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకుని యూరియా పొందాలని ఆమె సూచించారు.

# గుప్తనిధుల తవ్వకాల కలకలం...



గద్వాల, ఆగస్టు24(జనంసాక్షి): గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని నదీ అగ్రహారంలో కృష్ణానది సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్థులు అనుమానిస్తున్నారు. బుధవారం రాత్రి తవ్వకాలు చేసినట్లు స్థానికులు గుర్తించారు.

గతంలోనూ ఇదే ప్రాంతంలో తవ్వకాలు చేసిన వారిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. తాజా ఘటనపై పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అత్యాశే అనర్థాలకు మూలం: రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలనే అత్యాశతో కొందరు మూఢనమ్మకాలతో ఇలాంటి తవ్వకాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుప్తనిధుల పేరుతో జరుగుతున్న ఈ దందాపై పోలీసులు నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పాము కాటు కేసులకు పీహెచ్‌సీల్లోనే చికిత్స

- నవంబర్ 1 నాటికి జిల్లాలోని ప్రతి గర్భిణీకి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** జిల్లాలో పాము కాటు కారణంగా ఎలాంటి మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ వివిధ ఆరోగ్య అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాము కాటు కేసులు, గర్భిణీల ఆరోగ్య పరిస్థితులు, హిమోగ్లోబిన్ పరీక్షల నిర్వహణపై వైద్యాధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పాము కాటుకు గురైన వ్యక్తి ఆసుపత్రికి వచ్చినప్పుడు పాము కాటు విరుగుడు టీకా ఇవ్వడంలో ఎలాంటి అనవసరమైన జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. పాము కాటు లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వెంటనే అవసరమైన వైద్యం అందిస్తూ, ప్రాణాలను కాపాడేందుకు గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాము కాటు బాధితులను చికిత్స కోసం వేచి ఉంచడం లేదా అనవసర కారణాలతో ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం చేయరాదన్నారు. పీహెచ్‌సీ స్థాయిలోనే యాంటీ స్నేక్ వెనం అందించి, అవసరమైన ప్రాథమిక చికిత్సను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన సంఖ్యలో పాముకాటు విరుగుడు ఇంజెక్షన్లు అందుబాటులో ఉండేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మందుల నిల్వలు, అత్యవసర వైద్య సేవల సన్నద్ధతను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. భవిష్యత్తులో వనపర్తి జిల్లాలో పాము కాటు కారణంగా ఒక్క మరణం కూడా సంభవించకూడదనే లక్ష్యంతో వైద్య సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ప్రతి గర్భిణీకి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలి...**

జిల్లాలో గర్భిణీల ఆరోగ్యంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతి పీహెచ్‌సీలో గర్భిణీలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాలు పనిచేసే స్థితిలో ఉండేలా వైద్యాధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పీహెచ్‌సీలోని వైద్యాధికారి తమ పరిధిలోని పరికరాలు, సాంకేతిక సదుపాయాలు, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెంటనే గుర్తించి నివేదించాలని సూచించారు. ఏ పీహెచ్‌సీకైనా అదనపు సదుపాయాలు లేదా పరికరాలు అవసరమైతే వాటిని సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు.



హిమోగ్లోబిన్ పరీక్షల ద్వారా జిల్లాలోని తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలను గుర్తించి, వారికి వెంటనే అవసరమైన చికిత్స ప్రారంభించాలని ఆదేశించారు. నవంబర్ 1 నాటికి జిల్లాలోని ప్రతి గర్భిణీకి హిమోగ్లోబిన్ పరీక్ష పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షల అనంతరం రక్తహీనత ఉన్న గర్భిణీలను గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ఎలాంటి తీవ్రమైన రక్తహీనత కేసు గుర్తింపుకు దూరంగా ఉండకుండా ప్రతి గర్భిణీకి పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, మెడికల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సిమెంటు బేంచీల వితరణ



**వెల్దండ, ఆగస్టు 24 (జనంసాక్షి):** వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో యువకుడు నారమల్ల సందీప్ తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం నాలుగు సిమెంట్ బెంచీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నారమల్ల సందీప్ మాట్లాడుతూ.. పాఠశాలకు ఎప్పుడు,ఏ విధమైన సహాయ సహకారాలు అవసరమైనా తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద చెన్నయ్య,ఉప సర్పంచ్ అన్నమ్మ రాములు, వార్డు సభ్యురాలు సంధ్య జంగయ్య, నాయకులు శ్రీను, అరవింద్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో గోపాల్‌పేట విద్యార్థుల సత్తా

- ఎనిమిది మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**గోపాల్‌పేట, ఆగస్టు 24(జనంసాక్షి):** మహబూబ్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన 5వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోపాల్‌పేట, బుద్ధారం గ్రామాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎనిమిది గోల్డ్ మెడల్స్ సాధించారు. అండర్-10 విభాగంలో భవిష్, విఘ్నేష్ స్వర్ణ పతకాలు సాధించగా, అండర్-12 విభాగంలో జయభారతి, ఉమేష్, జయకృష్ణ, శ్రావ్య, వరుణ్, హరిహరన్ గోల్డ్ మెడల్స్ సాధించారు. కరాటే ఫైట్‌లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించడం పట్ల మాస్టర్ రాగిరి సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఇన్‌స్ట్రక్టర్లు, తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో జయరామ్, నిఖిల్ యాదవ్, దయ్యం రాజు, శ్యామ్, చంద్రశేఖర్, పవన్ యాదవ్, జస్వంత్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కార్యదర్శి రమేష్



**అమరచింత, ఆగస్టు 24 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాను సారంగా రాష్ట్ర టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సోమవారం రోజు మున్సిపాలిటీ లో రెండో వార్డు భాగ్యమ్మ వైఫ్ ఆఫ్ కురుమన్న గార్ల ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ వైస్ చైర్మన్ ఎస్ రాధ అరుణ్ కుమార్ వారు మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రమేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టి రవికాంత్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్ నాగల్ కడుమూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జగన్ పామిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు బిసి రెడ్డి మోహన్ రెడ్డి వీరేష్ గౌడ్ శ్రీరామ్ నరేష్ యాదవ్ అశ్వక్ కార్తీక్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రాజోలిలో సీసీ రోడ్లు వేయాలి




**రాజోలి, ఆగస్టు 24 (జనంసాక్షి) :** కొత్త రాజోలి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్‌ఖాన్‌లకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కస్తూర్బా పాఠశాలకు వెళ్లే సుమారు 200 మీటర్ల రహదారికి సీసీ రోడ్డు లేక బాలికలు, తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఎంపీ నిధులతోనైనా రోడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సుందరాజు, గిడ్డన్న, నాగరాజు, గౌండరాజు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి




**కల్వకుర్తి,ఆగస్టు 24(జనంసాక్షి):** కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపల్ ప్రొ. శార్వాణి అధ్యక్షతన ర్యాగింగ్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు చెరుకు మణికంఠ హాజరై ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రతి విద్యార్థికి భయరహిత, సురక్షిత విద్యా వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని వివరించారు. కార్యక్రమంలో ర్యాగింగ్ నిర్మూలన కమిటీ కన్వీనర్ డాక్టర్ పాపయ్య యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పూర్వ విద్యార్థి అజయ్ కౌండిన్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, ఆగస్టు 24 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో నేడు మంగళవారం 25న ఉదయం 10:00 గంటలకు వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి బీఎల్‌ఏతో విస్తృత సమావేశం నిర్వహించడం జరుగుతుందని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి , రాచమల్ల సిద్దేశ్వర్ హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి బి.ఎల్.ఎ విధిగా సమయానికి హాజరుకావాలని కోరారు. అలాగే జిల్లా స్థాయి నాయకులు మరియు మండల స్థాయి ముఖ్య నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కల్వకుర్తిలో ఎస్ఐఆర్‌పై బీజేపీ విస్తృత కార్యశాల

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై కార్యకర్తలకు తల్లోజు ఆచారి దిశానిర్దేశం
- మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహణ..భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



**కల్వకుర్తి, ఆగస్టు 24 (జనంసాక్షి):** కల్వకుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత కార్యశాల నిర్వహించారు. సమావేశానికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశం, విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యశాల ఇన్‌చార్జి రాంభూపాల్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గ ప్రసాద్,నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ,సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, ఎన్. శేఖర్ రెడ్డి, రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, అంజన్ రెడ్డి, బాలరాజు గౌడ్, లింగారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, బి. శంకర్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, ప్రత్యేక సమగ్ర సవరణ శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, రెండో స్థాయి బూత్ స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 24(జనంసాక్షి);** ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన పౌరులు ఫారం-6, డిక్లరేషన్, అవసరమైన ఆధారాలతో ఓటరుగా నమోదు



చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జాబితాలో తప్పులు, వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా వివరించాలని తెలిపారు. అర్హత లేని వారి పేర్లపై ఫారం-7 ద్వారా అభ్యంతరాలు స్వీకరించాలని సూచించారు.

మ్యాపింగ్ కాని, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, విచారణ తేదీ, సమయం, ప్రదేశాన్ని స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. నోటీసు, విచారణ మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని, వివరాలను బీఎల్ఓ యాప్‌లో




ఫొటోలు, ఆధారాలతో సహా నమోదు చేయాలని సూచించారు.

గద్వాల ఐడీఓసీ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నోటీసుల జనరేషన్ ప్రక్రియ వేగంగా పూర్తవుతోందని, గ్రామ, వార్డు సభలకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు, ప్రజావాణి అర్జీలను గడువులోగా పరిష్కరించాలని, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి



**ఉర్కొండ, ఆగస్టు 24, (జనంసాక్షి);**
ఉరుకొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలే నరేష్ కూతురు వస్త్రాలంకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి మండల ప్రజా ప్రతినిధులు , మండల నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మండలంలోని జకినాలపల్లి గ్రామంలో వార్డు సభ్యురాలు బొల్లు శారదమ్మ నర్సింహ కుమారుడు ఆంజనేయులు పావని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మంజుల శ్రీనివాసులు , కదిరి శేఖర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాగింగును ప్రతిఘటించాలి: షీ టీమ్ ఎస్ఐ




**గద్వాల, ఆగస్టు 24 (జనంసాక్షి):** ర్యాగింగ్‌ను విద్యార్థులు ప్రతిఘటించాలని షీ టీమ్ ఎస్ఐ రాణి పేర్కొన్నారు. ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు ర్యాగింగ్ వ్యతిరేకం-మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ర్యాగింగ్ కు గురైతే షీ టీమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మీనాక్షి మాట్లాడుతూ విద్యార్థినుల భద్రతకు కళాశాల అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ర్యాగింగ్ వేధింపులకు కాలేజీలో అవకాశం లేదన్నారు.

## నవాబ్‌పేటలో మెగా ప్లాంటేషన్‌పై సమీక్ష

- లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ జయ రామ్ నాయక్ ఆదేశం



**నవాబ్‌పేట, ఆగస్టు 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు (PSs), టెక్నికల్ అసిస్టెంట్లు (TAs), ఫీల్డ్ అసిస్టెంట్లు (FAs) తో వారపు ముందస్తు సమీక్షా సమావేశాన్ని ఎంపీడీఓ జయరామ్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ జయ రామ్ నాయక్ మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'మెగా ప్లాంటేషన్' (బృహత్ మొక్కల నాటే కార్యక్రమం) ను ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు.ఈ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయి అధికారులందరూ ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ఉండి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను కూడా నిరంతరం చూసుకోవాలని స్పష్టం చేశారు.



# పీఎండీడీకేవైతో వ్యవసాయ ఉత్పాదకత పెంచాలి: అదనపు కలెక్టర్

- పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 24(జనంసాక్షి);**
పీఎండీడీకేవై అమలుతో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంపునకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పథకం అమలు, సూచికల వారీగా పురోగతి, జాతీయ ర్యాంకులు, డేటా నమోదు, లక్ష్యాల ధ్రువీకరణపై సమీక్షించారు. ప్రస్తుతం జాతీయ ర్యాంకింగ్స్‌లో జోగులాంబ గద్వాల 27వ, నాగర్‌కర్నూల్ 58వ, జనగామ 65వ, నారాయణ



పేట 68వ స్థానాల్లో ఉన్నట్లు వెల్లడించారు. ర్యాంకుల కంటే సూచికల వారీ పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతి జిల్లా ప్రధానంగా సాగు చేసే మూడు పంటలను గుర్తించి, ప్రస్తుత ఉత్పాదకత, లక్ష్య దిగుబడి, దిగుబడి అంతరం, నాణ్యమైన విత్తనాలు, మెరుగైన వంగడాలు, నీటి నిర్వహణ, యాంత్రీకరణ, రైతుల శిక్షణ తదితర అంశాలతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల సహకారం



తీసుకోవాలని సూచించారు. సాగునీటి మౌలిక వసతులు, మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నిర్దేశిత 73 సూచికలను సమీక్షించి బలహీన అంశాలపై తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గద్వాల ఐడీఓసీ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు అనంతరం జిల్లా అధికారులకు సూచనలు చేశారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి 'పెంబర్ల' గుడ్ బై

- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజశేఖర్



**చేర్యాల, ఆగస్టు 24 (జనంసాక్షి):** బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్, మెడబోయిన వెంకటేశంలు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అభివృద్ధి, ప్రజా సేవ, నాయకత్వంపై నమ్మకంతో సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనర్ తాటికొండ సదానందం,కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలీం పాష, మాజీ ఎంపీటీసీ కోట వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజ్, పోరెడ్డి వెంకటేశం, పెంబర్ల తిరుపతి, పోతిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పెంబర్ల యాదగిరి, పెద్దరాజుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గర్నపెల్లి బాలకిషన్, గర్నపెల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు బస్టాండు సీసీ పనులకు ప్రారంభం

- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, ఆగస్టు 24 (జనంసాక్షి):** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన బస్టాండు ఆవరణలో చేపడుతున్న సీసీ బెడ్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బస్టాండు ఆవరణలో ఎత్తుపల్లాలు, గుంతల కారణంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు, ప్రయాణికుల కష్టాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా రూ.39 లక్షల 67 వేలతో సీసీ బెడ్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని,మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, జములమ్మ, శివసాయి, భాగ్యలక్ష్మి శివ, వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, డిప్యూటీ ఇంజనీర్ జంగయ్య, ఏఈ సంపత్ కుమార్, కాంట్రాక్టర్ కృష్ణ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూమికి హద్దులు నిర్ణయించాలి..

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ జెడ్పీటీసీ, శ్రీనివాస్‌రెడ్డి




గండీడ్, ఆగస్టు24 (జనంసాక్షి): గ్రామకంఠం భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించి, సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం గండీడ్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొమిరెడ్డిపల్లి గ్రామ కంఠంలోని సర్వే నంబర్ 298లోఉన్న భూమిని సర్వే చేయాలని కోరుతూ ఫిర్యాదు సమర్పించారు.సర్వేనంబర్ 298లోని భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,హద్దులను నిర్ధారించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ, పీఏసీఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకటయ్య, ఆంజనేయులు, డి.రవి కాంత్‌రెడ్డి, డి.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ స్పందన

- చట్టప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి.పాటిల్



నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులు సమర్పించిన అర్జీలను పరిశీలించి, వాటిని చట్టపరమైన నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం రెండు అర్జీలను స్వీకరించగా, అందులో భూమికి సంబంధించిన సమస్యలు, తగిన న్యాయం చేయాలని కోరుతూ వచ్చిన ఫిర్యాదులు ఉన్నాయి. ఆయా అర్జీలను పరిశీలించిన ఎస్పీ, ఫిర్యాదుదారుల సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు సూచనలు చేశారు. ఫిర్యాదులపై ఆలస్యం లేకుండా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావడానికి ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేద న్నారు. మూడో వ్యక్తుల ప్రమేయం, పైరవీలు లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుని, తమ సమస్యలను చట్టప్రకారం పరిష్కరించుకునే విధంగా పోలీసు శాఖ అందు బాటులో ఉంటుందని తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, చట్టపరమైన పరిష్కారాలు చూపించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, పోలీసు శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి పైరవీలకు తావులేకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని ఆయన కోరారు.ప్రజల సమస్యలకు సత్వర స్పందన, చట్టపరమైన పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ స్పష్టం చేశారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్

- ప్రజావాణికి 66 ఫిర్యాదులు




గద్వాల నడిగడ్డ, ఆగస్టు 24(జనంసాక్షి); ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ ఆదేశించారు.
సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి ప్రజల నుంచి మొత్తం 66 అర్జీలను స్వీకరించారు.ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజావాణి అర్జీలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా అధికారులు మండల స్థాయిలో ప్రజావాణి అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,మండల అధికారుల నుంచి ప్రతి వారం అర్జీల పరిష్కారంపై నివేదికలు తీసుకుని సమీక్షించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన సెన్సస్ నివేదికలను సంబంధిత శాఖలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు.
ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఒక లబ్ధిదారునికి అదనపు కలెక్టర్ ట్రైసైకిల్‌ను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రాజ్ కుమార్,మనోజ్ కుమార్ రెడ్డి, ఏ.ఓ మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ చెల్లించలేదని పత్తి పంట ధ్వంసం!

గద్వాల, ఆగస్టు 24(జనంసాక్షి): గద్వాల మండలం ఉండవెల్లి గ్రామంలోని మారమునగాల-1లో దారుణ ఘటన చోటు చేసుకుంది. వడ్డీ చెల్లించలేదనే నెపంతో ఓ రైతు పత్తి పంటను ట్రాక్టర్ తో తొక్కించి ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. బాధిత రైతు మద్దిలేటి కుమార్తె పెళ్లి కోసం ఏడాది క్రితం ఎకరం పొలాన్ని కుదువపెట్టి రూ.5.50 లక్షలు అప్పు తీసుకున్నారు. ఏటా వడ్డీ చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నా గడువు దాటడంతో అప్పు ఇచ్చిన వ్యక్తి పంటను నాశనం చేశాడని బాధితులు వాపోయారు. ఘటనపై బాధిత రైతు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మానవీయ కోణం: కూతురి పెళ్లి కోసం అప్పు చేసిన రైతుకు పంటే ఆధారమని, అదే పంటను కళ్ల ముందే ధ్వంసం చేయడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. చేతి కొచ్చిన పంట నాశనమైతే అప్పు ఎలా తీర్చాలో తెలియక లబోదిబో మంటోంది. ఇలాంటి అమానవీయ ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి



సంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి): పాలిటెక్నిక్ విద్యార్థుల ను విలీనం చేస్తూ తెచ్చిన 97 జీవోను రద్దు చేయాలని శక్తి పథకాన్ని రద్దు చేస్తూ పాలిటెక్నిక్ విధానాన్ని కొనసాగించాలని యుఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం.
ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విధానాన్ని రద్దు చేస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 రద్దు చేయాలని శక్తి పథకాన్ని రూపుమాపాలని యధావిధిగా పాలిటెక్నిక్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. దీనివల్ల పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులు నష్టపోతున్నారు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తామన్నారు. ఇప్పటికైనా శక్తి పథకాన్ని రూపుమాపుతూ 97 జీవోను రద్దు చేయాలి. పాలిటెక్నిక్ స్వయం ప్రతిపత్తిని కాపాడాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి పాలిటెక్నిక్ కళాశాలలో అనేక సమస్యలు ముందుకొస్తున్న వాటిని పరిష్కారం చేయాల్సిన పాలక ప్రభుత్వాలు వాటిని నీరు కార్చేదానికి కొత్త పథకాలను తీసుకువస్తూ విద్యార్థులను చదువుల నుండి దూరం చేసే ఎటువంటి కుట్ర సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు సందీప్ ఉపాధ్యక్షులు అనిల్ గర్ల్స్ కన్వీనర్ తులసి, కో కన్వీనర్ రుక్మిణి, జిల్లా కమిటీ సభ్యులు సిద్ధూ,సుదర్శన్, ధరణి, రేణుక, శ్రీలత, ప్రియాంక, పల్లవి, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల డిమాండ్లకు పరిష్కారం

- ఏఐటీయూసీ పోరాట ఫలితమేనన్న పులిజాల పరశురాములు
- సమ్మె విరమణతో కల్వకుర్తిలో ఆటో డ్రైవర్ల సంబరాలు




కల్వకుర్తి,ఆగస్టు 24, (జనంసాక్షి): ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడం ఏఐటీయూసీ పోరాటాల ఫలితమేనని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల పరశురాములు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.
ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లలో ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం, రవాణా రంగంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపులపై చర్యలు ఉన్నాయి. అలాగే ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టే ప్రతిపాదనను పూర్తిగా విరమించుకున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు దేశం సైదులు, రాజేష్, అమీర్, లక్ష్మీకాంత్ రెడ్డి, పరశురామ్ గౌడ్, మర్రిపల్లి శేఖర్,మహేష్, నాగరాజు, యాదగిరి, ఖదీర్, అంజయ్య నాయక్, ఎడ్ల జనార్దన్,శివ, కృష్ణ,మురళి, రవీందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేటలో ప్రజావాణి మూడు అర్జీల స్వీకరణ




నవాబ్‌పేట, ఆగస్టు 24 (జనంసాక్షి): మండల కేంద్రంలోని మండల పరిషత్ (MPP) కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జయ రామ్ నాయక్ తో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 3 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జయ రామ్ నాయక్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నీ రెవెన్యూ విభాగానికి చెందినవేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీలను త్వరితగతిన పరిశీలించి, చట్టపరిధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హాజరైన అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సొంత ఖర్చులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు




**మిడ్జిల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** కంచనపల్లి గ్రామంలో పోచమ్మ. గోన మైసమ్మ. గంగమ్మ. బోనాల సందర్భంగా నాగపుష్ప అశోక్ 7 వార్డు నెంబర్ సొంత ఖర్చులతో గ్రామంలో 10. ఎల్ఈడి డోమ్ లైట్స్ వేయించడం అమ్మవార్ల దగ్గర భక్తులకు వెలుతురు ఉండి ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహులు, ఉప సర్పంచ్, లక్ష్మమ్మ ఐలయ్య. వార్డు నెంబర్ చెన్నయ్య. పాండు .అరుణ ప్రవీణ్ కుమార్. భీమయ్య. శంకరయ్య. లింగం. ఇమ్రాన్. శేఖర్. లింగమయ్య. జంగిలయ్య. వెంకటయ్య. బాలస్వామి. నాగరాజు. విష్ణు. లతో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైరల్ ఫీవర్లపై అప్రమత్తంగా ఉండాల



**మిడ్జిల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** వర్షాకాలం నేపథ్యంలో వైరల్ ఫీవర్లు, జలుబు, దగ్గు, ఒళ నొప్పులు, నీరసం వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సూచించారు.
ఇటీవల కురుస్తున్న వర్షాలతో పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం, దోమల వృద్ధి, కలుషిత నీటి సమస్యల కారణంగా సీజనల్ వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
వైద్యాధికారి డాక్టర్ మిర్జా ముజ్తాబ బైగ్ మాట్లాడుతూ, వర్షాకాలంలో జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించడం, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించడం, జ్వరం వచ్చినప్పుడు స్వయంగా మందులు వేసుకోకుండా వైద్యుల సలహా తీసుకోవాలని తెలిపారు.
ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, జ్వరం ఎక్కువగా ఉండటం, తీవ్రమైన నీరసం లేదా ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. వైద్య అధికారులతో పాటు సిబ్బంది దేవయ్య.నీలమ్మ.సుగుణమ్మ.ఉన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**కోహెడ ఆగస్టు 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 15 అప్లికేషన్లు వచ్చినవని ఎంపీడీవో కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్లలో తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించినవి 9, ఏపీవోకు సంబంధించినవి ఒకటి, వ్యవసాయ శాఖకు సంబంధించినది ఒకటి, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించింది ఒకటి, ఏ ఈ హౌసింగ్ సంబంధించినవి ఒకటి పి ఆర్ ఒకటి, ఆరోగ్య శాఖకు సంబంధించింది ఒకటి వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఏ పి కె ఫైల్స్ తో అప్రమతంగా ఉండండి



• **సిఐ వెంకటట్ రెడ్డి**

**కంగ్టి, ఆగస్టు 24(జనంసాక్షి):** అపరిచితులు పంపించే ఏ పి కె ఫైల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంగ్టి సి ఐ వెంకట్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన సర్కిల్ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయడం వల్ల అనేక మంది పెద్ద మొత్తం లో తమ బ్యాంకు ఖాతాల్లో నుండి డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు మోసపూరిత లింకులు పంపి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఇలాంటి లింకు ఓపెన్ చేయడం వల్ల మండలం లో ఓ వ్యక్తి 97 వేల రూపాయలు కోల్పోయాడని గుర్తు చేశారు. దీనిపై కేసు కొనసాగుతుందన్నారు. ఏపీకే, యోనో వంటి యాప్ ల ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయరాదనీ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: నోడల్ అధికారి ఎన్ కిషోర్

కృష్ణ ఆగస్టు 24 (జనం సాక్షి): ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కృష్ణ మండల ఎంపీడీఓ, నోడల్ అధికారి ఎన్.కిషోర్ అధికారులకు సూచించారు.
సోమవారం జరిగిన ప్రజావానికి, రెవెన్యూకు సంబంధించి రెండు ఫిర్యాదులు, ఎంఈఓ కు సంబంధించి ఒకటి, ఎంపీడీఓకు సంబంధించి ఒక ఫిర్యాదు అందాయి. ప్రజవాణిలో నోడల్ అధికారి ఎన్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే లే అవుట్లకు అనుమతులు జారీ: జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే అవుట్లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అనుమతుల జారీ విష యంలో అధికారులు అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమిటీ పరిశీలనకు వచ్చిన జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబం ధించిన 6 లే అవుట్ దర ఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల క్లియ రెన్స్ వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.
కమిటీ పరిశీలన అనంతరం 3 లేఅవుట్లకు అను మతులు మంజూరు చేయగా, మరో 3 లే అవుట్ల దరఖాస్తులను తిరస్కరించింది. లే అవుట్ అనుమతుల జారీ ప్రక్రియలో ఆన్‌లైన్ విధానం తీసుకురావడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రక్రియను సులభతరం చేయడం, సమయాన్ని తగ్గించడం,అనవసరమైన భౌతిక సమావేశాలను నివారించడమేనని కలెక్టర్ తెలిపారు.ఆన్‌లైన్‌లో పరి శీలన పూర్తయిన తర్వాత కూడా ప్రతి దరఖాస్తుకు మళ్లీ భౌతిక సమావేశం నిర్వహిస్తే ప్రక్రియ రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ వెరిఫికేషన్ సమ యంలో ఏదైనా అధికారి లేదా కమిటీ సభ్యుడు అభ్యంతరం వ్యక్తం చేస్తే, ఆ అభ్యంతరాన్ని సిస్టమ్‌లోనే నమోదు చేసే విధానం ఉండాలని సూచించారు. అభ్యంతరం నమోదైన సందర్భంలో సంబంధిత ఫైల్‌ను తదుపరి స్థాయికి ఆటోమేటిక్‌గా పంపించేలా ప్రక్రియను రూపొందించవచ్చని తెలిపారు. అన్నిశాఖల అధికారులు ఆమోదించిన దరఖాస్తులకు మళ్లీ ప్రత్యేకంగా భౌతిక సమావేశం నిర్వహించాల్సిన అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లోనే తదుపరి ప్రక్రియకు ఫైల్‌ను పంపించే విధానం అమలు చేస్తే సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని స్పష్టం చేశారు.ఏదైనా అంశంపై అభ్యంతరం ఉన్న దర ఖాస్తులను మాత్రమే భౌతిక సమావేశానికి తీసుకువచ్చి చర్చించి నిర్ణయం తీసుకునే విధానం మరింత సమర్థవం తంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి లే అవుట్‌లోనూ రహదారుల ఇరు వైపులా మొక్కలు నాటే నిబంధనను ఖచ్చితం గా అమలు చేయాలని కలె క్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. పర్యావర ణ పరిరక్షణకు, లే అవుట్లలో పచ్చదనం పెంపొందించేందుకు ఈ నిబం ధనను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ అశోక్, నీటిపారుదల శాఖ ఈఈ సాల్మన్, ఆర్ అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్య, డీటీసీపీఓ కిరణ్, కోస్గి, మక్తల్, మద్దూరు టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబికి పటిష్ట బందోబస్తు: ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మిలాద్ ఉన్ నబి బందోబస్తు, పోలీసు సంఘం ఎన్నికలు, దీర్ఘకాలిక పెండింగ్ కేసులపై సమీక్షించారు.
మిలాద్ ఉన్ నబి సందర్భంగా జిల్లాలో శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించేలా మత పెద్దలు, ఇతర శాఖల అధికారులతో ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జెండాల ఏర్పాటు విషయంలో మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రార్థనా మందిరాలు, ప్రధాన మార్గాలు, చౌరస్తాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియోగ్రఫీ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

**పోలీసు సంఘం ఎన్నికలు పారదర్శకంగా...**

జిల్లాలో మంగళవారం నిర్వహించే పోలీసు సంఘం ఎన్నికలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. సర్కిల్ పోలీస్ స్టేషన్లలో సర్కిల్ వారీగా, ఇతర విభాగాల్లో హెడ్‌క్వార్టర్స్, జిల్లా కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో ఎన్నికలు జరపాలని, సిబ్బంది యూనిఫాం, గుర్తింపు కార్డులతో హాజరు కావాలని సూచించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించి అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆదేశించారు.
డీజీపీ వార్షిక క్రైమ్ రివ్యూ సమావేశానికి సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని, దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, ఆస్తి దొంగతనం కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను గుర్తించి ఆస్తులను రికవరీ చేయాలని సూచించారు. సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించి నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి




**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. బీజేవైఎం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ధన్నోజు నరేష్‌చారి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్‌గౌడ్, తల్లోజు ఆచారి హాజరై విద్యార్థులకు మద్దతు తెలిపారు.
నరేష్‌చారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నందున విద్యార్థుల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.



వేముల నరేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తని, విద్యాభ్యాసానికి అవసరమైన నిధులను ప్రభుత్వం సకాలంలో అందించాలని అన్నారు.
తల్లోజు ఆచారి మాట్లాడుతూ బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కళాశాలలు, అధ్యాపకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్థిక సమస్యలతో కళాశాలలు మూతపడే పరిస్థితి ఉందని, విద్యార్థులకు హాల్‌టికెట్లు, సర్టిఫికెట్లు నిలిపివేసే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తల్లోజు ఆచారి హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా శాంతి సమావేశం



**కొడిపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా ముస్లిం, హిందూ సోదరులతో సమావేశం నిర్వహించగా, పండుగను పరస్పర సహకారం, సోదరభావం సామరస్య వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని చిలప్ చెడు ఎస్ఐ నర్సింలు, సూచించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా, చట్టాలను గౌరవిస్తూ, గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## రేషన్ కార్డుల కోసం ఏళ్ల నిరీక్షణకు తెర

- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు భరోసా
- కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్



**కొల్చారం, ఆగస్టు 24 (జనంసాక్షి):** గత 15 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం శుభవార్త అందించిందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులకు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జీపీఓల సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పేదలకు ఆహార భద్రత కల్పించే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు.

## యువ నాయకులకు యూత్ ఎక్సలెన్స్ అవార్డు



**బెజ్జంకి, ఆగస్టు 24 (జనంసాక్షి):** బెజ్జంకి మండలానికి చెందిన దొడ్ల ప్రశాంత్, బేగంపేట గ్రామానికి చెందిన ఎల శేఖర్ బాబు లకు'యూత్ ఎక్సలెన్స్ అవార్డు-2026' లభించింది. ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ, చిరంజీవి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కళాభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో డీఎస్పీ ప్రతాప్,జబర్దస్త్ నటుడు జీవన్,మిలీనియం శ్రీనివాస్,సొల్లు అజయ్ వర్మ తదితరుల చేతుల మీదుగా దొడ్ల ప్రశాంత్,ఎల శేఖర్ బాబులు అవార్డులను అందుకున్నారు.గ్రామీణ ప్రాంతం నుంచి యువతకు ఆదర్శంగా నిలుస్తూ,సమాజ సేవతో పాటు వివిధ రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఇద్దరు యువ నాయకులను బెజ్జంకి మండలానికి చెందిన పలువురు ప్రముఖులు,గ్రామస్తులు అభినందించి,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జాతీయ లోక్ అదాలత్

## విజయవంతానికి న్యాయవాదులు సహకరించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర



**సంగారెడ్డిబ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వచ్చే నెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జిల్లా న్యాయ సేవాధికార సం స్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానీ చంద్ర సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా భవానీ చంద్ర మాట్లాడుతూ.. రాజీకి అనుకూలమైన కేసులను గుర్తించి, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని న్యాయవాదులను కోరారు. సివిల్, క్రిమినల్ కాంపౌండబుల్, చెక్‌బౌన్స్, బ్యాంకు రికవరీ, మోటారు ప్రమాదాల క్లెయిమ్‌లు, కుటుంబ, కార్మిక వివాదాలు తదితర కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్‌కు రిఫర్ చేసి పరిష్కరించేందుకు సహకరించాలని సూచించారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వరం, సులభంగా, సామరస్యపూర్వకంగా పరిష్కారమవడంతో సమయం, ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు. పరిష్కరించుకున్న కేసులకు సంబంధించి చెల్లించిన కోర్టు ఫీజును నిబంధనల ప్రకారం తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. సంజీవ రెడ్డి, కార్యదర్శి, న్యాయవాదులు తమ సూచనలు, సలహాలను అందించారు. లోక్ అదాలత్ విజయవంతానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యుడు లేక.. ఆవు మృతి..?

- కోహిర్ ఆస్పత్రికి తాళాలు..
- వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రైతు ఆవేదన
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు..
- కాంట్రాక్ట్ డాక్టర్‌ను తొలగించి శాశ్వత వైద్యుడిని నియమించాలని రైతులు డిమాండ్



**కోహీర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీ పరిధిలో పశువైద్యశాల సిబ్బంది నిర్లక్ష్యంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పట్లూర్ బేస్ కాలనీకి చెందిన పేద రైతు సోనాయిల లక్ష్మయ్యకు పశుపోషణే జీవనాధారం. సోమవారం ఉదయం ఆయనకు చెందిన పాడి ఆవు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే ప్రభుత్వ పశువైద్యశాలకు తీసుకెళ్లారు. ఉదయం సుమారు 9.30 గంటలకు ఆస్పత్రికి చేరుకున్నప్పటికీ వైద్యుడు, సహాయక సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరని రైతు ఆరోపించారు. ఆస్పత్రికి తాళాలు వేసి ఉండటంతో గంటల తరబడి వేచి చూసినా ఎవరూ రాకపోవడంతో ఆవుకు సకాలంలో చికిత్స అందలేదన్నారు. దీంతో తన కళ్లముందే ఆవు మృతి చెందిందని రైతు లక్ష్మయ్య కన్నీరుమున్నీరయ్యారు.

పశువైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని రైతులు ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే మందులు కూడా ఆస్పత్రిలో అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే ఉచిత మందుల విషయంలోనూ అనుమానాలు ఉన్నాయని, దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

అనంతరం లక్ష్మయ్యతో పాటు పలువురు యువకులు, రైతులు కోహీర్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. విధులకు గైర్హాజరైన పశువైద్యుడితో పాటు బాధ్యులైన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాడి ఆవు మృతితో జీవనాధారం కోల్పోయిన తన కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో స్థానిక యువకులు పశువైద్యుడిని విధులకు సంబంధించిన రికార్డులు చూపించాలని కోరగా, సిబ్బంది ఎవరూ లేరని సమాధానం ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ వైద్యుడిని విధుల నుంచి తొలగించి, శాశ్వత పశువైద్యుడిని నియమించాలని ప్రజావాణిలో డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్దఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్టాండ్ సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టాలి

### బ్యాటరీ రాజు డిమాండ్



**మక్తల్, ఆగస్టు 24 (జనంసాక్షి):** మక్తల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు, ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు-రాష్ట్ర మంత్రివర్యులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నాయకుడు బ్యాటరీ రాజు డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యంత పరిమిత విస్తీర్ణంలో ఉన్న మక్తల్ బస్టాండ్‌లో ముందు భాగంలో, లోపల ఇరువైపులా పెద్ద సంఖ్యలో దుకాణాల డబ్బాలను ఏర్పాటు చేశారని తెలిపారు. చిన్న స్థలంలో 40 నుంచి 50కి పైగా డబ్బాలకు టెండర్లు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆర్టీసీ అధికారులను నిలదీశారు. బస్టాండ్‌లో కేవలం నాలుగైదు బస్సులు మాత్రమే నిలిచే స్థలం ఉండటంతో, మిగిలిన బస్సులు ప్రధాన రహదారిపైనే ఆగాల్సి వస్తోందని, దీంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

టెండర్ ఏ వ్యాపారం కోసం తీసుకున్నారో అదే నిర్వహిస్తున్నారా లేదా?

టెండర్ పొందిన అసలు వ్యక్తులే వ్యాపారం చేస్తున్నారా లేక ఇతరులకు అద్దెకు ఇచ్చారా?

కేటాయించిన విస్తీర్ణాన్ని మించి ఆక్రమణలు చేశారా?

ఈ అంశాలపై ఆర్టీసీ అధికారులు ఎందుకు తనిఖీలు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర రద్దీ ఏర్పడి, ప్రయాణికుల నగదు, మొబైల్ ఫోన్లు చోరీకి గురవుతున్నాయని మండిపడ్డారు. వర్షాకాలంలో బస్టాండ్ వెనుక భాగంలో వర్షపు నీరు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నా నిర్వహణను గాలికొదిలేశారని దుయ్యబట్టారు.

ప్రయాణికుల భద్రత, కనీస సౌకర్యాల కంటే డబ్బాల ద్వారా వచ్చే ఆదాయానికే ఆర్టీసీ ప్రాధాన్యత ఇవ్వడం తగదన్నారు. బస్సులు, ప్రయాణికులకు సరిపడా స్థలాన్ని కేటాయించిన తర్వాతే మిగిలిన స్థలానికి టెండర్లు వేయాలని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులపై కలెక్టర్, మంత్రివర్యులు విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని, బస్సుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న డబ్బాలను వెంటనే తొలగించి బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని బ్యాటరీ రాజు కోరారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- రూ.5 వేల జరిమానా.. పకడ్బందీ దర్యాప్తుతో నిందితుడికి శిక్ష
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**మెదక్ బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన లక్ష్మణ్ సుమారు 14 ఏళ్ల క్రితం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరిని వివాహం చేసుకుని ఇల్లరికం వచ్చాడు. వీరికి అభిలాష్, కార్తీక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన లక్ష్మణ్ తరచూ భార్య, కుటుంబ సభ్యులను వేధించడంతో 2023లో అతడిని కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయటకు పంపించారు. ఈ క్రమంలో 2025 సెప్టెంబర్ 30న లక్ష్మణ్ గడిపెద్దాపూర్ గ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. అదే రోజు రాత్రి పుట్టి ఆంజనేయులుతో కలిసి మద్యం సేవించాడు. అనంతరం మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో ఆంజనేయులు లక్ష్మణ్‌పై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని బయట పడేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు 2025 అక్టోబర్ 1న అల్లాదుర్గ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శంకర్ కేసు నమోదు చేశారు. అల్లాదుర్గ్ సీఐ రేణుకరెడ్డి సమగ్రంగా దర్యాప్తు చేపట్టి, సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.

ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అర్షద్ సహకరించారు. పకడ్బందీగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

## జిల్లావ్యాప్తంగా నేడు భారీగా సామూహిక మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమం చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**




**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి నేడు జిల్లావ్యాప్తంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో జిల్లాలో సామూహికంగా మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మండల, నియోజకవర్గ స్థాయిలోనూ విస్తృతంగా మొక్కలు నాటాలని, ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించాలని తెలిపారు.

వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అన్ని శాఖలు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను జిల్లా స్థాయికి అందించాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

- **మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలి**
- **ఈగల్ ఫోర్స్ ఎస్పీ రఘువీర్**



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** జిల్లాలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని ఈగల్ ఫోర్స్ ఎస్పీ రఘువీర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధ్యక్షతన జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తు, డ్రగ్స్ నిర్మూలన చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే నేరస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట హిస్టరీ షీట్లు తెరవాలన్నారు. వాణిజ్య పరిమాణానికి మించిన డ్రగ్స్ కేసుల్లో నిందితుల ఆస్తుల జప్తుకు చట్ట ప్రకారం సిఫారసు చేయాలని ఆదేశించారు.

సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా సేకరించి నాణ్యమైన దర్యాప్తు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని రఘువీర్ సూచించారు. జిల్లాలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1,485 కిలోల గంజాయి, 5 కిలోల ఆల్ప్రాజోలం ఎలాంటి పెండింగ్ లేకుండా డిస్పోజల్ చేసినందుకు పోలీసు అధికారులను అభినందించారు. సంగారెడ్డి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రామ్ నాయక్, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, సైదా నాయక్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్-న్యాబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై కేంద్రం చిన్నచూపు సరికాదు: హఫీజ్ దుద్దీన్



**మెదక్, ఆగస్టు 24 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ దుద్దీన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడం తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షకు నిదర్శనమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు సరికాదన్నారు.

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఇలాంటి పర్యటనకు అనుమతి నిరాకరించడం బాధాకరమన్నారు.

**గుజరాత్‌కు ఒక న్యాయం.. తెలంగాణకు మరో న్యాయమా?**

ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్న కేంద్రం తెలంగాణ విషయంలో భిన్నంగా వ్యవహరించడంపై హఫీజ్ దుద్దీన్ ప్రశ్నించారు. గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చి, తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనకు నిరాకరించడం వెనుక కారణాలను కేంద్రం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలని, రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

విదేశీ పెట్టుబడులు వస్తే కొత్త పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం సహకరించాలని కోరారు. రాజకీయ విభేదాలను ఎన్నికల వరకే పరిమితం చేసి, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని సూచించారు.

**పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీయాలి...**

అనుమతి నిరాకరణ అంశాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పార్లమెంట్‌లో లేవనెత్తాలని హఫీజ్ దుద్దీన్ కోరారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కేంద్రాన్ని నిలదీయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలకు అనుమతుల విషయంలో పాటిస్తున్న ప్రమాణాలను కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీని బట్టి నిర్ణయాలు మారకూడదని, తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెట్టుబడుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు.

## సమయపాలన పాటించని అటవీశాఖ అధికారులు





**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం ఉదయం 11 గంటల సమయానికే కార్యాలయం తెరుచుకోకపోవడంతో, తలుపులకు తాళాలు దర్శనమిచ్చాయి. విధులకు సమయానికి హాజరుకాకుండా అధికారుల గైర్హాజరీపై స్థానిక ప్రజలు, మండల స్థాయి నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధికారులపై సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అటవీ శాఖ తరఫున సంబంధిత శాఖాధికారులు పాల్గొనాల్సి ఉండగా, కేవలం డ్రైవర్ మాత్రమే హాజరవడం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అధికారులకు బదులుగా డ్రైవర్ హాజరుకావడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## 2వ వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

- **మాజీ కౌన్సిలర్ బుక్క మహేష్**



**జడ్చర్ల, ఆగస్టు 24 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట 2వ వార్డులో ఉన్న ప్రమాదకర ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, లో-వోల్టేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుక్క మహేష్ మాట్లాడుతూ కావేరమ్మపేటలోని గ్రామ చావిడి వద్ద ఉన్న పాత ఐరన్ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. అలాగే ఆదర్శనగర్ కాలనీలో ప్రస్తుతం ఉన్న సింగిల్ ఫేస్ సప్లై స్థానంలో త్రీ-ఫేస్ సప్లైకి మార్చాలని, శివాలయం వీధిలో ప్రజలను వేధిస్తున్న తీవ్ర లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి ఆధునికరీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి బకాయిల విడుదలకు ప్రజావాణిలో వినతి

అమరచింత జనం సాక్షి ఆగస్టు 24 మండలశీలో సోమవారం నాడు ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు యస్‌అజయ్ మండల అధ్యక్షులు కే శంకర్. లు మాట్లాడుతూ అమరచింత మండలం లోని పామీరెడ్డి పల్లి గ్రామంలో ఎండాకాలం ఏప్రిల్ మే నెలలో కొత్తచట్టం బి జీ రామ్ జి చట్టం జూలై నుంచి కూలీలు కష్టపడి పనిచేసినప్పటికీ వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కు సంబందించిన రెండు నెలలు. కొత్త వి బి జి రామ్ చట్టం జూలై. ఆగస్టు నెలలకు సంబంధించిన పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో వేతనలు చెల్లిస్తామని నిబంధన ఉన్నప్పటికీ అమలులో అధికారులు విఫలమయ్యారని వాపోయారు. ఈ కార్యక్రమం లో మోహన్.గోవిందమ్మ. కుర్మక్క. పార్వతమ్మ. మన్యమ్మ. చంద్రమ్మ. నాగరాజు అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలోని దళితవాడల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



**అమరచింత, ఆగస్టు 24 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్.అజయ్ సోమవారం నాడు అమరచింత మున్సిపాలిటీ లోని 4,5.వార్డులో నెలకొన్నసమస్యలను తమ సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.5వ వార్డులో మాజీ ఎంపీ విఠల్ రావు శంకుస్థాపన చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నిర్మాణానికి తగిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాలుగవ వార్డు పాత ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాలు భవనం పూర్తయినప్పటికీ అధికారికంగా ప్రారంభం చేయకపోవడం సరికాదని. వెంటనే ఆ భవనాన్ని ప్రారంభించి కొత్తగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.కమ్యూనిటీ హాల్ కు వెళ్లేందుకు రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. దళితులకు ప్రత్యేక చట్టం ద్వారా వచ్చిన సబ్ ప్లాన్ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్లు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ రమేష్.ఎస్సి అరుణ్.చందు లక్ష్మయ్య.పెంటన్న సొలొమాను శ్రీకాంత్ దితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రియాంక

అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా అధికారులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఆర్ డి ఓ వెంకట్ రాములు, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, అటవీ శాఖ అధికారి గణేశ్, కమలుద్దీన్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ ఐ ఈ వో సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబం ధిత అధికారులు పాల్గొ న్నారు.

# ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు

- ఎస్‌ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు.
గ్రామ, వార్డు సభల్లో బీఎల్‌ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలోని పేర్లను ప్రజలకు చదివి వినిపించాలని సీఈఓ సూచించారు. 18 ఏళ్లు నిండిన అర్హులు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవడం, వివరాల్లో తప్పులు ఉంటే ఫారం-8, అర్హత లేని ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మ్యాపింగ్ కాని, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, విచారణ తేదీ, సమయం, ప్రదేశాన్ని స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. నోటీసు జారీకి, విచారణకు మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని, నోటీసుల వివరాలను బీఎల్‌ఓ యాప్‌లో ఫొటోలతో నమోదు చేయాలని ఆదేశించారు.
అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ జిల్లాలో నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న గ్రామ, వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఎస్‌ఐఆర్ ప్రక్రియపై వివరించినట్లు తెలిపారు.

## వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- కౌడిపల్లి ఎస్ ఐ అమరేందర్ రెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 24 (జనంసాక్షి):** వర్షాకాలంలో ప్రజలు, రైతులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని కౌడిపల్లి ఎస్ ఐ అమరేందర్ రెడ్డి, సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. పొలాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ స్టార్టర్ డబ్బాలు, విద్యుత్ పరికరాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాలను తాకవద్దని హెచ్చరించారు. విద్యుత్ మరమ్మతులు చేపట్టే సమయంలో తప్పనిసరిగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, నిపుణుల సహాయంతోనే పనులు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, రైతులు మరియు ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా భద్రతా చర్యలు పాటించాలని ఎస్ ఐ అమరేందర్ రెడ్డి, కోరారు.

## భారత్ గ్యాస్ కొరకు తిప్పలు

- రాని ఓటీపీలతో తీరని పడికాపులు
- వందల సార్లు ఫోన్ చేసిన రాని ఓటీపీ
- వంట గ్యాస్ కొరకు పేద ప్రజల ఎదురు చూపులు
- ఓటీపీల కొరతను సాల్వ్ చేయండి
- జెన్ రాజ్. ఫౌండేషన్ అధ్యక్షులు సోమ భాస్కర్ గౌడ్



**కొల్లాపూర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో ఇండియా గ్యాస్ కొరత నెలకొంది. ఆయా మండలాల లోని ప్రజలు గ్యాస్ బుకింగ్ కొరకు ఫోన్లో ప్రయత్నించగా ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఓటిపి మాత్రం రావడం లేదని జెనరాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు సోమ భాస్కర్ గౌడ్ ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అసలు రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా ? లేవా ? అనవసరంగా ఓటీపీ పేరుతో పేద ప్రజలను మభ్య పెడుతున్నారా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ చేస్తున్న క్రమంలో ఓటీపీకీ బదులుగా 8 గంటల వరకు మీకు ఓటీపీ వస్తుందని మెసేజ్ కూడా వస్తుంది తీరా చూస్తే ఎనిమిది గంటలు వేచి చూసినా రావడలేదని భాదితులు చెప్తున్నారు. మరి కొందరికి 4 గంటల్లో ఓటీపీ వస్తుందని మెసేజ్ వస్తుంది కానీ రావడం లేదు.

# మెదక్ కాంగ్రెస్‌కు కంచుకోటగా మారుతుంది: మహేష్‌కుమార్ గౌడ్



**మెదక్ టౌన్, ఆగస్టు (జనంసాక్షి):** ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, మెదక్‌ను కాంగ్రెస్‌కు కంచుకోటగా తీర్చిదిద్దుతామని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి మెదక్ పీఏసీ సమావేశానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, డీసీసీ అధ్యక్షుడు పూజల హరికృష్ణ, మాజీ మంత్రి చంద్రశేఖర్ రావు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు, రానున్న రాజకీయ కార్యాచరణపై చర్చించారు. అర్హులైన పేదల ఓటు హక్కును కాపాడేందుకు ఎస్‌ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ ప్రత్యేకంగా కృషి చేసిందన్నారు. నోటీసులు అందుకున్న వారు అవసరమైన వివరాలను సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు.
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మతం, కులం పేరుతో రాజకీయాలు కాకుండా ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిపై యువత ప్రశ్నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.
కాంగ్రెస్‌లో కార్యకర్తలకు స్వేచ్ఛకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమన్నారు. పార్టీ కోసం పని చేసిన పాత, సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీలు, సొసైటీలు, ఆలయ కమిటీలు, లైబ్రరీలు తదితర పదవుల్లో 70 శాతానికి పైగా అవకాశాలు సీనియర్, పాత కార్యకర్తలకు దక్కేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహిస్తాం

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 24(జనంసాక్షి):** ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్‌ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్‌ఓలు, బిఎల్‌ఎ లు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్‌ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తామని వివరించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్‌ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై బీఎల్‌ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల్లో బీఎల్‌ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు.



01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా వివరించాలన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారుఅనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూడాలని తెలిపారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్‌ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని, విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్‌ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్?దలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చెన్నయ్య, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, ఆర్డీఓలు, ఎం.ఆర్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- **ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణి కి గైర్హాజరైన 7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ**
- **ప్రజావాణిలో 89 పిర్యాదుల స్వీకరణ**





**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగష్టు 24(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి సత్వరం పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణి కి గైర్హాజరైన 7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. షోకాజ్ తర్వాత గైర్హాజరైతే అధికారు లపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు అధికారులకు సమర్పించారు.

**ప్రజావాణిలో 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు...**

ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా...**

ప్రజావాణి అనంతరం, అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తామాట్లాడుతూ, ప్రజావాణికి అన్ని.శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి అని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వ పరంగా, జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, అత్యవసర పరిస్థితులు మినహా ఏ శాఖకు చెందిన అధికారి కూడా ప్రజావాణికి గైర్హాజరు కావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

అధికారిక సెలవులో ఉన్నవారు లేదా ముందస్తుగా స్పష్టమైన అనుమతి పొందినవారు మాత్రమే మినహాయింపుకు అర్హులని తెలిపారు. ఇకపై ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు.

కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్. పి . సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభం

- **రూ.87.53 కోట్లతో నిర్మాణం.. 4,235 ఎకరాలకు సాగునీరు**
- **రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**







**వనపర్తి బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలతో పాటు అదనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లాలో రూ.87.53 కోట్ల వ్యయంతో నిర్మించిన కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాష్ట్ర అబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మోటార్లు ఆన్ చేసి ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 18 తండాల పరిధిలో మొత్తం 4,235 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఇందులో వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాల ఆయకట్టు ఉంది.

**ఇచ్చిన హామీలతో పాటు అదనపు అభివృద్ధి...**

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు చెప్పని అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, సుమారు రూ.36 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టుకు వారి ఇష్టదైవమైన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టొ పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

**యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి...**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ఏటా రూ.60 వేల కోట్లను వడ్డీ కింద చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నాం...**

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా రెండు జిల్లాల్లో 4,235 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు కోసం రూ.87.53 కోట్లు ఖర్చు చేయడంతో పాటు 245 ఎకరాల భూసేకరణ చేపట్టినట్లు వివరించారు.

గత పాలకులు అనేక ప్రాజెక్టులు పూర్తి చేశామని చెప్పినా, వాస్తవంగా పెండింగ్‌లో ఉన్న పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందన్నారు. మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి కర్నెతండా పరిధిలోని తండాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుల రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ఎంపీ వివరించారు. ఈ ప్రాంతంలో మొబైల్ టవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





**రూ.29 కోట్లతో పెండింగ్ పనులు పూర్తి...**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.87 కోట్లతో జీవో జారీ చేసినప్పటికీ సుమారు రూ.47 కోట్లు ఖర్చు చేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేస్తూ ఇప్పటివరకు సుమారు రూ.29 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

మిగిలిన నిధులను భూసేకరణ, ఇతర పెండింగ్ పనులకు వినియోగించి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటివరకు సుమారు రూ.2,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత...**

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మార్కండేయ ప్రాజెక్టుతో పాటు కర్నెతండా వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి సారించిందన్నారు.

కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంత్ సేవాలాల్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరు పెట్టేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభంతో ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యం మెరుగుపడి వ్యవసాయాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.

అనంతరం వనపర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సర్జ్‌పూల్ వద్ద నీటి ప్రవాహానికి పూజలు నిర్వహించి పూలు సమర్పించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్‌కర్నూల్ ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ యార్డు చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.